

**రంజాన్ వేళలు**
ఇఫ్తార్
సా. 6:23 (సోమవారం)
సెహరీ
ఉ. 4:56 (మంగళవారం)

ఎలాంటి లోటుపాట్లు లేకుండా
## పది పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలి



**కృష్ణాజిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ**

మచిలీపట్నం మేజర్ న్యూస్ : నేటి నుండి జిల్లాలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను 2

18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
సోమవారం 17 మార్చి 2025 పేజీలు 8

# మచిలీపట్నం నగర అభివృద్దే లక్ష్యం

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి కొల్లు రవీంద్ర**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నగర అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మంత్రి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి మచిలీపట్నం నగరంలోని 19వ డివిజన్లో రూ. 14.48 లక్షల విలువైన సిఎస్ఆర్ నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఆ డివిజన్లో రూ. 5.70 లక్షల వ్యయంతో పైలాన్ పార్కుకు కాంపౌండ్ వాల్, అదేవిధంగా పార్కులో రూ. 8.78 లక్షల వ్యయంతో వాకింగ్ ట్రాక్ నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంతం బ్రిటిష్ కాలం నాటి నుంచి ఎంతో చరిత్ర కలిగి ఉందని వివరిస్తూ 1990లో వచ్చిన తుఫాను కారణంగా బందరు పట్టణం ముంపుకు గురైందని, దానికి గుర్తుగా ఆ సమయంలో ప్రపంచ బ్యాంకు నిధులతో నిర్మించిన పైలాన్ ను అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేసిన సంఘటనను మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం ఈ పైలాన్ పార్క్ లోతట్టు ప్రాంతం కావడంతో ఎవరికీ ఉపయోగం లేకుండా పోయిందని, దీనిని మెరక చేయించి, అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో మొదటి దశగా దాదాపు రూ. 15 లక్షల వ్యయంతో పార్కుకు ప్రహరీ గోడ, వాకింగ్ ట్రాక్ నిర్మించేందుకు నిధులను వెచ్చిస్తున్నామన్నారు. **మిగతా 2లో...**



ఉత్సాహపూరితంగా...
# క్రీడాపోటీలు

- 18 నుండి పోటీలలో పాల్గొననున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు
- పాత సాంప్రదాయానికి తిరిగి అంకురం చేస్తున్న సీఎం చంద్రబాబు
- గత ఐదేళ్ల పాలనలో ఇటువంటి కార్యక్రమాలు జరపలేదు
- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఈ నెల 18 నుండి విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఉత్సాహపూరిత వాతావరణంలో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో క్రీడాప్రాంగణాన్ని సందర్శించిన అనంతరం టెన్నిస్ కోర్టులో ఆదివారం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ గతంలో ఈ సాంప్రదాయం ఉండేదని, గత ప్రభుత్వం శాసన సభ సంస్కృతి సాంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. 2




# నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన



స్పందించిన కేంద్ర ప్రభుత్వ రైల్వే ఉద్యోగులు
యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు
నేటి దినపత్రిక సూర్య పత్రికకు ప్రశంసల వెల్లువ

(పెడన, మేజర్ న్యూస్)
ఈనెల మూడవ తేదీన అద్వానంగా రైల్వే ట్రాక్లు కథనానికి కేంద్ర ప్రభుత్వ రైల్వే అధికారులు స్పందించారు. యుద్ధ ప్రాతిపదికన పట్టణంలో గల రైల్వే ట్రాకులు మర మత్తులు చేపట్టారు. దీంతో అధ్వానంగా ఉన్న రైల్వే ట్రాక్లు సుందరంగా తయారయ్యాయి. గతంలో అధ్వానంగా ఉన్న రైల్వే ట్రాక్ల వల్ల అనేక చిన్నచిన్న ప్రమాదాలకు గురైన ద్విచక్ర వాహనదారులు పత్రిక కథనం ద్వారా అధికారులకు తెలియజేసేలా చేసినందుకు పత్రికకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెంటనే ప్రజా సమస్యలపై పత్రికా కథనాల ద్వారా స్పందించిన అధికారులకు కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఇదేవిధంగా గూడూరు రోడ్లో గల రైల్వే గేటు ట్రైన్ వెళ్లిన వెంటనే తీసేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

(మొదటిపేజీ తరువాయి)

### ఎలాంటి లోటుపాట్లు లేకుండా

## పది పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలి

ఎలాంటి లోటుపాట్లు లేకుండా కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధర్ రావు, క్షేత్రాధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి పదవ తరగతి పరీక్షల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ సోమవారం ఉదయం 9:30 గంటల నుండి 145 కేంద్రాలలో ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. బాలిక విద్యార్థులను తనిఖీ చేసేందుకు కొన్నిచోట్ల మహిళా పోలీసులు కొరత ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. దీంతో సచివాలయం పరిధిలో పనిచేస్తున్న మహిళ పోలీసుల సేవలను పరీక్షా కేంద్రాల్లో ఉదయం కొంతసేపు వినియోగించుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్లను అనుమతించరాదని అప్పుడే పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించగలరని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లు ఉండడం వల్ల చాలా ఇబ్బందికర వాతావరణం ఏర్పడుతుందన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా ఎప్పటికప్పుడు విద్యార్థులకు నిబంధనలు కచ్చితంగా తెలియజేయాలన్నారు. ప్రశ్నాపత్రాలను ఎక్కడంటే అక్కడ పడేయకుండా వాటిని పద్ధతి ప్రకారం చెత్త బుట్టలో వేసే లాగా సూచించాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో డిఇఓ రామారావు, ఉమ్మడి కృష్ణా జిల్లా పరిశీలకులు కృష్ణమోహన్, పలువురు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎస్హెచ్వోలు పాల్గొన్నారు.

### మచిలీపట్నం నగర అభివృద్దే లక్ష్యం



అదేవిధంగా పిల్లల కోసం స్కేటింగ్ కోర్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నామని, వేగంగా పార్కు సుందరీకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. దీనికి సమీపంలోని పోర్ట్ రోడ్డును మచిలీపట్నం రైల్వే స్టేషన్ నుంచి మూడు స్తంభాల సెంటర్ వరకు 80 అడుగుల వెడల్పుతో రోడ్డును విస్తరించేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా ఇటీవల రహదారులకు ఇరువైపులా ఆక్రమణలను తొలగించిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేస్తూ నగరంలోని డ్రైనేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించామని, త్వరలో వాటికి కూడా నిధులను తీసుకురానున్నట్లు మంత్రి తెలిపారు. రాజకీయాలు శాశ్వతం కాదని, రాజకీయాలకతీతంగా పాలకవర్గ సభ్యులు నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బండి రామకృష్ణ, కొనకళ్ళ జగన్నాధరావు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

### సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర



**జగ్గయ్యపేట మార్చి 16 మేజర్ న్యూస్ :** మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులు తిరుగుతూ గ్రామస్తులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలో ముఖ్యంగా కోతులు, కుక్కల సమస్య తీవ్రతరంగా ఉందని, ఇటీవల కాలంలో కరెంటు చార్జీలు అధికలోడు పేరుతో వేలాది రూపాయలు బిల్లులు వచ్చాయని బాధితులు సిపిఎం పార్టీ నాయకుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు షేర్ మహ్మద్ పేట గ్రామానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో గల గండ్రాయి గ్రామ సమీపంలోని షేర్ మహ్మద్ పేట గ్రామానికి ఇళ్ల స్థలాలను ఇచ్చారని, దూరంగా ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో ఆ స్థలాల్లోకి వెళ్ళటానికి ఎవరు ఇష్టపడటం లేదని దీంతో ఆ స్థలాలు స్థలాలుగానే ఉన్నాయన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైన గ్రామంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. వడ్డెర బజార్లో విద్యుత్ స్తంభానికి ట్రాక్టర్ తగలటంతో స్తంభం ఒరిగిపోయిందని ప్రమాదకరంగా ఉందని, ఆ స్తంభం స్థానంలో మరో స్తంభాన్ని వేరే ప్రాంతంలో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, జే వెంకటరావు, కాకనబోయిన సుబ్బారావు, పుట్టం హనుమంతరావు, కటకం గోపి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహపూరితంగా... క్రీడాపోటీలు





(మొదటిపేజీ తరువాయి)

సీఎం చంద్రబాబు నాయుడు, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మళ్లీ పాత సాంప్రదాయదాయానికి స్వాగతం పలకటం గొప్ప నిర్ణయన్నారు. మానవుడి దైనందిన జీవితంలో స్ట్రెస్, బిజీలైఫ్ నుంచి క్రీడాపోటీలు ద్వారా సేదతీరవచ్చున్నారు. అందుకనే ప్రతి నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం స్టేడియంలను అభివృద్ధి చేయనున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు, టూరిజంకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని చీఫ్ విప్ జీవీ అన్నారు. కూటమి ప్రభుత్వం పార్టీలతో సంబంధం లేకుండా అందరినీ క్రీడాపోటీలకు ఆహ్వానించడం జరిగిందన్నారు. అందరూ వస్తారని ఆశిస్తున్నామని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు దాదాపు 12 రకాల ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 18, 19 తేదీల్లో మధ్యాహ్నం 3 గంటల నుండి క్రికెట్, టెన్నిస్, టెన్నికాయిట్, త్రోబాల్, బాడ్మింటన్, కబడ్డీ, వాలీబాల్, వంద మీటర్ల పరుగు పందెం, టగ్ ఆఫ్ వార్, టెబుల్ టెన్నిస్ తదితర ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని వివరించారు. అలాగే ఈ నెల 20వ తారీఖున హరిత బెర్మ్ పార్క్లో బడ్జెట్ డిన్నర్ తో పాటు క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో టూరిజం పూర్తిగా దెబ్బతిందని, అలాగే స్పోర్ట్స్ ను సైతం పక్కన పడేశారని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆవేధన వ్యక్తం చేశారు. కాని కూటమి ప్రభుత్వం టూరిజం, స్పోర్ట్స్ కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, మన రాష్ట్రం నుంచి ఒలంపిక్ బంగారు పతక సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. విద్యాశాఖ ద్వారా విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు పెంపొందేలా విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు.

ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ దశాబ్దం క్రితం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు క్రీడాపోటీలు నిర్వహించే సాంప్రదాయం ఉండేదని, మళ్లీ సీఎం చంద్రబాబు ఈ సాంప్రదాయాన్ని కొనసాగించడం హర్షనీయమన్నారు. విపక్ష సభ్యులు కేవలం హోదా కావాలి, మైక్ కావాలంటున్నారు కాని సభకు వస్తే తప్పకుండ వారికి మాట్లాడే అవకాశం ఇస్తామని, వారు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఏపీఎల్ఏ సెక్రటరీ ప్రసన్న కుమార్, టీడీఎల్పీ ఇన్ ఛార్జి కోనేరు సురేష్, శాఫ్ ఏవో రమావత్ వెంకట రమణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు అని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. ఆదివారం ఉదయం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లా డుతూ, పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల గర్వించదగిన మహనీయుడు అని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడిచి, అభివృద్ధి పరమైన కార్యక్రమాలను విజయవాడ నగరపాలక సంస్థ చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్యకుమారి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపి నాయక్, మేనేజర్ ఎయుబి శర్మ, సిబ్బంది పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

### చెడు ప్రవర్తన కలిగిన వారికి పోలీస్ కౌన్సిలింగ్



**జగ్గయ్యపేట: మార్చి 16 మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట, చిల్లకల్లు పరిధిలో ఇటీవల జరుగుతున్న వరుస హత్యలు, దొంగతనాలు, చట్ట విరుద్ధ అసాంఘిక కార్యకలాపాలు నేపథ్యంలో జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం చెడు నడత కలిగిన వారికి పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. దీనిలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిగా పోస్టల్ శాఖలో పనిచేస్తున్న పి.వసంతరావు పై అనేక కేసులు ఉండటంతో ఆయనకు కూడా పోలీసు వారు కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ పాత అలవాట్లను మార్చుకొని మంచి నడవడికను అల వాటు చేసుకోవాలని సూచించారు. చెడు నడతను వీడకుండా చట్ట వ్యతిరేకం గా ప్రవర్తించాలని చూస్తే చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిం చారు. ఈ కౌన్సిలింగ్ లలో రెండు రకాల వృత్తులలో ఉన్న వారితో పాటు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న పోస్టల్ శాఖ పోస్ట్మాన్ పివి వసంతరావు కూడా ఉన్నారు. ఈ సమావేశంలో సబ్ ఇన్స్పెక్టర్లు జి.రాజు, వెంకటేశ్వరరావు. శ్రీనివాస్లు పాల్గొన్నారు.

### ఈద్గా కు ప్రహరీ గోడలు నిర్మించాలని ఎమ్మెల్యేకి వినతి



**జగ్గయ్యపేట మార్చి 16 మేజర్ న్యూస్ :** గత ఆగస్టులో వచ్చిన వరదల వలన పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో ముస్లింల ప్రార్థన స్థలం ఈద్గా రెండు వైపుల గోడ కూలిపోవడం జరిగిందని దానిని వెంటనే ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి గోడ నిర్మాణం పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ముస్లింలు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి గోడ నిర్మాణం పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సవరణ బిల్లు అందరి ముస్లింలకు ఆమోదయోగ్యంగా లేదని ముస్లింలకు మాత్రమే సంబంధించిన స్వతంత్ర సంస్థని అందులో ఉంది అని వేరే వారికి స్థానం లేదని ఆ బిల్లును తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యులు వారు తిరస్కరించే విధంగా చూడాలని జగ్గయ్యపేట ముస్లింలు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ముస్లింలు పాల్గొన్నారు.

### ఓపెన్ విద్యార్థుల పరీక్షల పర్యవేక్షణలో కనబడని జిల్లా కోఆర్డినేటర్

**విజయవాడ మార్చి 16 మేజర్ న్యూస్ :** యన్.టి.ఆర్ జిల్లాలలో ఇప్పటికే ఓపెన్ ఇంటర్ లో పరీక్షల నిర్వహణ లో సాక్షాలతో పలు మీడియా కథనలు సైతం వెలుగులోకి వచ్చాయి. ఇదేకాకుండా యన్.టి.ఆర్ జిల్లా కో-ఆర్డినేటర్ పరీక్షల నిర్వహణలో పర్యవేక్షకుడుగా ఎక్కడ కనబడ లేదనే ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి. ఏ జిల్లాలోనైన డిసి,ఏసి ఒక్కరే ఉంటారని తెలుస్తోంది. కాని విచిత్రం ఏమిటంటే యన్.టి.ఆర్ జిల్లాలో మాత్రం డిసి ఒక్కరైతే మరొకరు తక్కువ హోదా కలిగిన వారు ఏసి గా మరొకరు పనిచేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ కమిటీ లో డిఇసి నెంబర్ గా ఉన్న డిసి కనీసం ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణ తనిఖీల్లో కనబడకపోవడం ఆశ్చర్యాని తలపిస్తుందని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. జిల్లాలో ఇంత జరుగుతున్న పలు కథనాలు బహిర్గతం అవుతున్న జిల్లా కలెక్టర్ గాని ఆపై రాష్ట్ర ఉన్నతాధికారులు గాని సరైన సమయంలో స్పందించకపోవడంతో యన్.టి.ఆర్ జిల్లాలోని విద్యాశాఖ అధికారి తీరు మరింతగా మారి విద్యా వ్యవస్థ పై, విద్యార్థుల భవిష్యత్తు పై ప్రభావం పడే అవకాశాలు లేకపోలేదు. దీని మూలంగా జిల్లాలో పరీక్షల ఉత్తీర్ణత శాతం తగ్గే పరిస్థితులు నెలకొన్నే అవకాశం లేకపోలేదు. అసలు ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణలో పర్యవేక్షణ అధికారిగా యన్.టి.ఆర్ జిల్లాలో డిసి ఉన్నట్లా లేనట్లా అనే పలు అనుమానాలు తల్లెతుతున్నాయి. ఇప్పటికైన మీడియాలో వస్తున్న వరుస కథనాల పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణలో, ప్రస్తుతం జరగబోయే ఓపెన్ టెన్త్ పరీక్షల నిర్వహణ, మీడియాలోని వరుస కథనాలపై నిజనిర్ధారణ కమిటీ వేసి వాటిపై విచారించి ఏమైన అవినీతి,అక్రమాలు జరిగాయో వాస్తవాలను ప్రజలకు బహిర్గతం చేయాలని పలువురు మేధావులు కోరుతున్నారు.

# ఎల్వీపీఈఐ ఆధ్వర్యంలో గ్లకోమా అవగాహనా వాక్






**విజయవాడ మేజర్ న్యూస్ :** కంటి వ్యాధులలో గ్లకోమా తీవ్రతరమైనదని, గ్లకోమా సోకితే అంధత్వం సంభవించే ప్రమాదం ఉందని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడే వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలో గ్లకోమా కన్సల్టెంట్ ఆఫ్థల్మాలజిస్ట్ డాక్టర్ మయాంక్ రాయ్ తెలిపారు. ఈ మేరకు గ్లకోమా వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఆదివారం గ్లకోమా అవగాహన వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా గ్లకోమా ఉన్నవారి సంఖ్య దాదాపు 80 మిలియన్లు ఉన్నదన్నారు. దాదాపు 50 శాతం మందికి అది సోకినట్టు తెలీదని, వ్యాధి ముదిరిన వరకు లక్షణాలు బయటపడవన్నారు. గ్లకోమా తీవ్రదశకు వచ్చేవరకూ లక్షణాలు కనబడకపోవడంతో చికిత్స చేయకపోతే, గ్లకోమా అంధత్వానికి దారితీయవచ్చు అన్నారు. 40 ఏళ్ల వయస్సు పైబడిన ప్రతి 200 మందిలో ఒకరికి, 80 ఏళ్లు పైబడిన ప్రతి ఎనిమిది మందిలో ఒకరికి గ్లకోమా ఉందన్నారు. అందుబాటులో ఉన్న గణాంకాలు 1.2 కోట్ల భారతీయులు (భారత జనాభాలో 4.5 శాతం) గ్లకోమా బారిన పడుతున్నారని సూచిస్తున్నాయన్నారు. అందులో 11 లక్షలమంది గ్లకోమా కారణంగా అంధులయ్యారన్నారు. క్రమబద్ధమైన పరీక్ష ఒక్కటే త్వరిత నిర్ధారణ చేయగలుగుతుందని, దృష్టి వైకల్యాన్ని నివారిస్తుందన్నారు. అధిక మయోపియా (దూరం చూడటానికి మందంగా ఉన్న కళ్ళద్దాలు) ఉన్నవారికి, మధుమేహం ఉన్నవారికి, 4-6 వారాలకన్నా ఎక్కువ కాలం స్టెరాయిడ్లు ఉపయోగించి నవారికి, గ్లకోమా కుటుంబ చరిత్ర ఉన్నవారికి గ్లకోమా వచ్చే ప్రమాదం ఉన్నదన్నారు. తరచూ కంటి పరీక్షలు నిర్వహించుకోవడం చాలా ముఖ్యమన్నారు. గ్లకోమా వ్యాధి గురించి అవగాహన పెంచడానికి ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ మార్చి 8, 16 తేదీలలో గ్లకోమా అవగాహన వారోత్సవాన్ని నిర్వహించిందన్నారు. వారం రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో సామాజిక మాధ్యమంలో ప్రచారాలు, ప్రాక్టీసు చేస్తున్నవారికోసం వర్క్‌షాప్‌లు నిరంతర వైద్య విద్య (సిఎంఈ) సెషన్‌లు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పాల్గొన్నారు.

# డీకోడెక్స్ 2025 హ్యాకథాన్‌లో ప్రశంసలు గెలుచుకున్న అమృత విశ్వ విద్యాపీఠం, అమరావతి క్యాంపస్ విద్యార్థులు

**విజయవాడ, మార్చి 15, మేజర్ న్యూస్ :** ముంబైలోని ఎన్ఎల్ దాల్మియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ అండ్ రీసెర్చ్ (ఎన్ఎల్‌డిఐఎంఎస్‌ఆర్) లో ఫిబ్రవరి 14, 15,2025 తేదీల్లో జరిగిన 24-గంటల హ్యాకథాన్ డీకోడ్‌ఎక్స్ 2025లో ఆంధ్రప్రదేశ్‌లోని అమృత విశ్వ విద్యాపీఠం, అమరావతి క్యాంపస్ విద్యార్థులు 100,000 రూపాయల మొదటి బహుమతిని గెలుచుకున్నారు. అమరావతి క్యాంపస్‌లోని అమృత స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ విద్యార్థులు టీమ్ కోడ్‌బ్లూ సభ్యులు ప్రజ్వాల యడ్లపల్లి, నాయుడు యశ్వంత్ రెడ్డి, పరిస వత్సల్ వినూత్న, విశ్లేషణాత్మక నైపుణ్యాలు, స్మార్ట్ ఆలోచనల అసాధారణ ప్రదర్శన ఇది. డీకోడెక్స్ 2025 అనేది ఎన్ఎల్‌డిఐఎంఎస్‌ఆర్ యొక్క ఫ్లాగ్‌షిప్ పాన్ ఇండియా ఈవెంట్, ఇది భారతదేశం అంతటా ఉన్న విద్యార్థులకు ఒక వేదికను అందిస్తుంది, టెక్నాలజీ, ఫైనాన్స్, మార్కెటింగ్, హెల్త్‌కేర్ వంటి డొమైన్‌లలో వాస్తవ-ప్రపంచ వ్యాపార దృశ్యాలను పరిష్కరించడానికి వారిని సవాలు చేస్తుంది,ఇది వారి విశ్లేషణాత్మక సామర్థ్యాలను పరిశ్రమకు అంతర్లీనంగా ఉన్న ఆవిష్కరణ, సంపాదించిన జ్ఞానం యొక్క వాస్తవ-ప్రపంచ అనువర్తనాన్ని పెంపొందిస్తుంది. ప్యాలెట్‌సెన్స్ ఛాలెంజ్‌లో ఉత్తమ పరిష్కారం కోసం కోడ్‌బ్లూ బృందం ప్రశంసలు అందుకుంది. ప్రాబ్లమ్ స్టేట్ మెంట్ ను విశ్లేషించి, సరఫరా లాజిస్టిక్స్ డొమైన్‌లో అత్యాధునిక ఎల్‌ఓటీ సాంకేతికతను ఉపయోగించి ఖర్చు-సమర్థవంతమైన, వినూత్న వ్యాపార పరిష్కారాన్ని అందించింది. ఈ పరిష్కారం తెలివైన క్లస్టరింగ్,రూట్ అల్గోరిథంలు, ఆప్టిమైజ్ చేసిన బ్యాటరీ నిర్వహణ ద్వారా వస్తువుల ట్రాకింగ్ ఖచ్చితత్వాన్ని పెంచుతుంది, చివరికి కార్యాచరణ సామర్థ్యం, ఖర్చు ఆదాను పెంచుతుంది. ఎన్.ఎల్.దాల్మియా ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ ముదిత్ దాల్మియా నుండి ట్రోఫీ, మొదటి బహుమతి (రూ.1 లక్ష) అందు కో వడం జట్టుకు గర్వకారణం. అమరావతి క్యాంపస్‌లోని కార్పొరేట్, ఇండస్ట్రీ రిలేషన్స్ సెంటర్ హెడ్, కెరీర్, డిజైన్ థింకింగ్, ఇన్నోవేషన్ కోచ్ అయిన భాస్కర్ మల్లుభొట్ల టీమ్ కోడ్‌బ్లూను ప్రశంసిస్తున్నారు. "విద్యార్థులకు ఆవిష్కరణ, డిజైన్ థింకింగ్‌పై శిక్షణ ఇవ్వడం కేవలం ఒక భాగం మాత్రమే, కానీ ప్రయత్నం అమలులోకి వచ్చి ఫలాలను ఇవ్వడం గమనించడం గర్వకారణం" అని అన్నారు. అమరావతి క్యాంపస్ డైరెక్టర్ ఎంఎస్ విజయేంద్ర, అమృత స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి కె జయశంకర్ బృందం వారి అత్యుత్తమ విజయానికి అభినందనలు తెలిపారు. ఈ విజయం అమృత విశ్వ విద్యాపీఠంకు ఒక ముఖ్యమైన ఘనతగా చెప్పవచ్చు, జాతీయ స్థాయిలో కాంపిటిటివ్ సాంకేతికత ఆధారిత ఈవెంట్లలో దాని ఉనికిని మరింత బలోపేతం చేస్తుంది.







# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు ఇచ్చేందుకు సిద్ధం

**జగ్గయ్యపేట మార్చి 16 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రిమండలి సమావేశంలో పట్టణంలో రెండు, గ్రామాలలో మూడు సెంట్ల ఇండ్ల స్థలాలను ఇవ్వాలని నిర్ణయించిన ప్రకారం అర్హులైన వారందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో అర్జీలను దాఖలు చేయించడం జరుగుతుంది. దీనిలో భాగంగా పట్టణంలో గల పలు వార్డులలో భారత కమ్యూనిస్ట్ (సిపిఐ) పార్టీ బృందం అర్హులైన పేదలందరికి ప్రభుత్వ ఉచిత ఇండ్ల కోసం అర్జీలను వ్రాయడం జరుగుతుంది. అర్హులైన పేదల ఇండ్ల స్థలాల అర్జీలను సిపిఐ పార్టీ నియోజకవర్గ, పట్టణ సమితుల ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మండల తహశీల్దార్ కార్యాలయంలో అర్హులైన వారితో అర్జీలను అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని సిపిఐ పార్టీ నియోజకవర్గ, పట్టణ కార్యదర్శులు అంబోజి శివాజీ, జూనెబోయిన శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైయఫ్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు మాశెట్టి రమేష్, పోతుపాక వెంకటేశ్వర్లు, సిపిఐ పార్టీ పట్టణ నాయకులు షేక్ అసదుల్లా, భోగ్యం నాగులు,మెటికల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## అత్యుత్తమ ఫీచర్లతో సామ్‌సంగ్ గెలాక్సీ ఎఫ్16 5జీ




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, దాని ప్రసిద్ధ గెలాక్సీ ఎఫ్ సిరీస్ పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తూ, గెలాక్సీ ఎఫ్16 5జీని విడుదల చేసింది. గెలాక్సీ ఎఫ్16 5జీ అద్భుతమైన ఎస్-అమోఎల్‌ఈడీ డిస్ప్లే, 50 ఎంపీ ట్రిపుల్ కెమెరా, ఆరు తరాల ఆండ్రాయిడ్ అప్‌గ్రేడ్‌లు, ఆరేళ్ల భద్రతా నవీకరణల వంటి ఆహ్లాదక రమైన, ఈ విభాగంలో అత్యుత్తమ ఫీచర్‌లను అందిస్తూ గెలాక్సీ ఎఫ్ సిరీస్ వారసత్వాన్ని కొనసాగిస్తోంది. జెన్ జి యొక్క వేగవంతమైన జీవనశైలికి అ నుగుణంగా ఇది రూపొందించబడిందని, అసాధారణమైన వినియోగదారు అనుభవం కోసం పనితీరు, మన్నిక, వినోదాన్ని సజావుగా మిళితం చేస్తుంద ని సామ్‌సంగ్ ఇండియా ఎంఎక్స్ బిజినెస్ డైరెక్టర్ అక్షయ్ ఎస్.రావు అన్నారు.

## బధిర మహిళలకు కూటమి భరోసా




**విజయవాడ, మార్చి 15, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ ఆఫ్ డెఫ్ (మూగ, చెవిటి) ఉమెన్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ కార్యక్రమం ఠాకూర్ గ్రంథాలయ పరిషత్ వారి సమావేశ మందిరం రాఘవయ్య పార్క్ విజయవాడలో ఆదివారం ఉదయం 10 గంటలకు జి కోటేశ్వరరావు చైర్మన్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దివ్యాంగ మహిళలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని బధిర మహిళలకు భరోసా ఇచ్చారు.. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా బధిర మహిళలకు కుట్టు మిషన్, బ్యూటిషన్ మొదలు వాటిలో శిక్షణ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. బదిర మహిళల సంఘానికి స్థలం కేటాయించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి మూగ చెవిటి భాష అనువాదకులు కారడి రాజు ఠాగూర్ గ్రంథాలయ గ్రేట్ వన్ అధికారిని కే రమాదేవి. ఠాగూర్ లైబ్రరీ అసిస్టెంట్ కే రాంబాబు ఎన్టీఆర్ జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ ఆఫ్ ఉమెన్ అధ్యక్షులు యన్.ధరణికుమారి, ప్రధాన కార్యదర్శి అరుణ, రాష్ట్ర నలుమూలల నుంచి 250 మంది బధిర మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మోదుమూడికి చెందిన మహిళ మృతి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మోదుమూడి వంతెన వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సనకా లక్ష్మీ (55) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది సేకరించిన వివరాల ప్రకారం మోదుమూడి గ్రామం నుండి అవనిగడ్డ ద్విచక్ర వాహనంపై ఒక మహిళ, ఒక పాపతో వెళ్తున్న వాహనదారుడికి.. అవనిగడ్డ నుండి కోడూరు వస్తున్న ప్రైవేటు బస్సు ఎదురు రావడంతో మార్జిన్ లోకి వాహనాన్ని దింపగా వాహనం వెనక కూర్చున్న.. మహిళ పక్కనే నడుస్తున్న ఆర్టీసీ బస్సు వెనుక చక్రాల కింద పడిపోవడంతో, మహిళ తల భాగం వెనుక చక్రాల కింద పూర్తిగా నుజ్జునుజ్జై సంఘటనా స్థలంలోనే దుర్మరణం పాలయ్యింది. క్షణాల్లోనే ఎవరు ఊహించని విధంగా జరిగిన హఠాత్ పరిణామంలో మహిళ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ప్రమాదంలో గాయాలు పాలైన వాహనదారుడు మరో పాపను 108 అంబులెన్స్ లో అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు.

## సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ కార్యక్రమం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 17వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. జిల్లా కేంద్రంతో పాటు, డివిజన్, మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ఎనలేనిది



## అమరజీవి పొట్టి శ్రీరాములు ఘననివాళులర్పించిన సీపీ

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని పోలీస్ కమి షనర్ వారి కార్యాలయంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు అమరజీవి పొట్టి శ్రీరాము లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా నగర పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయుడు, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కృషిచే సిన కృషివలుడు పొట్టి శ్రీరాములు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస మార్గాలలో పయనిస్తూ, మద్రాసు రాజధానిగా ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో తెలుగువారి కష్టాలకు చెలించి భాష ప్రయుక్త రాష్ట్రం కావాలని ఉద్యమించి అమరులయ్యారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కన్నా తన ప్రాణమేమీ ఎక్కువ కాదని నిరాహార దీక్ష చేపట్టి మరణించగా, మరణానంతరం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధించారు. అలాంటి మహనీయుని స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలో నింపుకొని వారి బాటలో పయనిస్తూ, లక్ష్యాలను సాధించాలని పోలీస్ కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ తో పాటు సి.ఎస్.బి. ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, మేజర్ న్యూస్ :** తెలుగు ప్రజలకు ప్రత్యేక రా ష్ట్రం కోరుతూ అమర జీవి పొట్టి శ్రీరాములు చేసిన పోరాటం చాలా గొప్పదని, ఆయన చేసి న త్యాగం చిరస్మరణీయమని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ కలెక్టర్ క్యాంప్ కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమా లలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆమరణ దీక్ష చేసి ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాముల త్యాగనిరతిని ఈ సందర్భంగా స్మరిం చుకున్నారు. ప్రేమ, నిస్వార్థంతో కూడిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత గొప్ప వ్యక్తుల ఆశయాలను స్ఫూర్తిగా తీసు కొని ఉన్నత స్థానాలకు చేరేందుకు కృషిచేయా లని సూచించారు. మహనీయుల త్యాగనిరతి, స్ఫూర్తిని భావి తరాలకు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇలాం టి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## అమరజీ పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

### రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం మేజర్ న్యూస్ : అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్ని అర్పించిన మహనీయుడని, ఆయన త్యాగం మరువలేనిదని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా నగరంలోని జిల్లా కోర్టు సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి మంత్రి, ఇతర కూటమి నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు వారికంటూ ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని, ఆ ఆశయ సాధన కోసం మొట్టమొదటిగా నినందించి 1953వ సంవత్సరంలో ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవియైన మహా పురుషుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.దాదాపు 58 రోజులపాటు నిరాహార దీక్ష చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన గొప్ప వ్యక్తి అని, ఆయన సాధించిన త్యాగ ఫలాలను ఈ రోజు తెలుగు వారందరూ అనుభవిస్తున్నారని, అటువంటి మహనీయుడిని తెలుగు ప్రజలందరూ గుర్తుపెట్టుకుని ఘనంగా నివాళులర్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, కూటమి నాయకులు బండి రామకృష్ణ, కొనకళ్ల జగన్నాథరావు (బుల్లయ్య) తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన డీ కే బాలాజీ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యులైన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు.ఆదివారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



పొట్టి శ్రీరాములు తెలుగు భాషకు ఒక ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన,మహనీయులన్నారు. కేంద్ర ప్రభుత్వం వద్ద తెలుగు భాషకు ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని చర్చకు వచ్చినప్పటికీ నిర్ణయం తీసుకోలేదన్నారు. భాషలకు ఒక ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే ఆలోచన అందరికీ వచ్చిందన్నారు. అయితే మహనీయులు పొట్టి శ్రీరాములు దాన్ని ఆచరణలో పెట్టారన్నారు. పొట్టి శ్రీరాములు 58 రోజులు నిరాహార దీక్ష చేసి తెలుగు రాష్ట్రం ఏర్పాటు కోసం తుది శ్వాస విడిచారన్నారు. ఆయన చనిపోయాక చాలా భాషా రాష్ట్రాలకు డిమాండ్ వచ్చిందన్నారు.కేంద్ర ప్రభుత్వం స్పందించి దేశంలోనే,మొట్టమొదటిసారిగా భాషా ప్రయుక్త రాష్ట్రంగా తెలుగువారి కోసం ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేసిందన్నారు.ఆ విధంగా దేశంలోని వివిధ భాషలకు ప్రత్యేక రాష్ట్రాలు రావడానికి శ్రీరాములు కారకులయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఆంజనేయ ప్రసాద్ కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన సేవలు చిరస్మరణీయం

### సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట: మార్చి 16 మేజర్ న్యూస్ :** పట్టణంలో గల అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా స్థానిక అప్సర థియేటర్ రోడ్డు, జమ్మి చెట్టు సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ దేశంలో ఒక ప్రత్యేక స్థానం పొందింది. మాట్లాడే భాషా ఆధారంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కోసం పోరాటం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆలోచన ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది, ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన సేవలు చిరస్మరణీయం. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తుమ్మేపల్లి నరేంద్ర రావు, మాజీ కౌన్సిలర్ చారుగుండ్ల కొండా, జనసేన నాయకులు జివిడి ప్రసాద్, గుడ్ల రామారావు, తటకనూరి శ్రీనివాస బ్రహ్మం, రామిశెట్టి భద్రాచలం,నరికెళ్ల నాగభూషణం,గవిని సిద్దు, కొణకంచి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారి గుండెల్లో పొట్టి శ్రీరాములు చిరస్థాయిగా నిలిచిపోతారు : లంకిశెట్టి బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా స్థానిక 16వ డివిజన్ ఐదు రెండు సెంటర్ లో ఆదివారం వారి జయంతి వేడుకలు వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ ప్రతి తెలుగువాడు గుండెల్లో ఉంచుకోవలసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అన్నారు. తెలుగువారి కోసం భాషా ప్రయోక్త తెలుగు రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన,మహనీయుడు పొట్టి శ్రీరాములని అన్నారు.కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ మామిడి మురళీకృష్ణ మాట్లాడుతూ శ్రీరాములు జీవితం నేటి తరానికి, రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయం అని తెలుగువారి కోసం ప్రాణా త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములని కొనియాడారు.కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యదర్శి మాదిరెడ్డి అంజిబాబు, న్యాయవాది గరిమెళ్ళ ప్రభాకర్ రావు, కె. ఆంజనేయులు, పవన్ లు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ఎనలేనిది

### ఎమ్మెల్యే వెనిగండ్ల

**జయంతి వేడుకల్లో పాల్గొని శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే**



**గుడివాడ, మేజర్ న్యూస్:** తెలుగువారందరూ నిత్యం స్మరించుకోదగిన మహానుభావుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములనీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాన్ని తెలుగు ప్రజలు ఎన్నటికీ మరువరని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ పట్టణ వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదివారం ఉదయం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాసవి చౌక్ సెంటర్లో గల శ్రీరాములు విగ్రహానికి వైశ్య సంఘాల పెద్దలతో కలిసి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము జోహార్ పొట్టి శ్రీరాములు అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ... ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన ఆత్మత్యాగం తెలుగువారి దృఢసంకల్పానికి నిదర్శనమన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులర్పిస్తూ ఆ అమరజీవి త్యాగాన్ని మనమందరం స్మరించుకుందామన్నారు. ఆంధ్రులు ఉన్నంత కాలం శ్రీ పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులనీ, ఆయన సంకల్పం,



పట్టుదలను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, పట్టణ వైశ్య సంఘ అధ్యక్షుడు జవ్వాజి గంగరాజు, ఆర్యవైశ్య కళ్యాణ మందిర అధ్యక్షుడు పోకూరి మోహనరావు, కార్యదర్శి తిరువిధి శ్రీరాములు, వైశ్య సంఘాల పెద్దలు దుడ్డు చిన్నా,కొత్త మురళి, కసెట్టి శ్రీనివాస్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పెద్దలు దండమూడి సీతారామస్వామి, పలువురు వైశ్య సంఘాల ప్రముఖులు, అనుబంధ విభాగాల పెద్దలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరులో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి




**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని గుడ్లవల్లేరులో ఘనంగా నిర్వహించారు. గుడ్లవల్లేరు ప్రధాన సెటరులోని గడియార స్థంభంవద్దగల పొట్టి శ్రీరాములు విగ్రహానికి, మండల పరిషత్, పంచాయతీ కార్యాలయాలవద్ద చిత్ర పటాలకు ఎంపిడిఓ టి.విజయ సారధి, కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సారధి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు పోరాట స్ఫూర్తిని, త్యాగనిరతిని ఈనాటి యువత ఆదర్శంగా తీసుకుని నవసమాజ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమంలో మండలపరిషత్, పంచాయతీ, సచివాలయ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శం

### ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ, మార్చి 16, మేజర్ న్యూస్: పట్టణం లోని కాకాని నగర్‌లో ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆదివారం నాడు కూటమినేతలతో వారి కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాను. ఆయన త్యాగం చిరస్మరణీయం. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణకు జీవితాంతం కృషిచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కోటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొవ్వ సెంటర్లో గ్రామ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో...



**మొవ్వ (మార్చి 16) మేజర్ న్యూస్:** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 124వ జయంతిని మండల కేంద్రమైన మొవ్వ సెంటర్లో గ్రామ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములని వాసవి క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాసవి క్లబ్ అధ్యక్షులు నంబూరి జగదీష్ కృష్ణ, కార్యదర్శి పువ్వాడ వరలక్ష్మి, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు వై జగన్ మోహన్ రావు, పువ్వాడ సురేష్ సంఘ ప్రతినిధులు చిట్టూరి శ్రీనివాసరావు, బెజవాడ సాంబశివరావు, పల్లంపాటి సాయి, పువ్వాడ శ్రీనివాసరావు, వై సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో..

**జగ్గయ్యపేట మార్చి 16 మేజర్ న్యూస్ :** నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కోసం ఆమరణ దీక్ష చేసిన అమరజీవి దళితులకు దేవాలయ ప్రవేశం కల్పించాలంటూ పోరాడిన అభ్యుదయవాది, సమస్యల పరిష్కారం కోసం గాంధీ మహాత్ముడు చూపిన అహింసా మార్గంలో



పయనించిన మహనీయులు పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగురాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శం మని, ఆయన త్యాగం చిరస్మరణీయం మని మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణకు జీవితాంతం కృషిచేశారని కొనియాడారు.అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలన్నారు. అలాగే ఆయన పేరుమీద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నెల్లూరు జిల్లాని పొట్టి శ్రీరాములు జిల్లాగా పేరు పెట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫిజ్ జున్నీసా- పఠాన్ ఫిరోజ్ ఖాన్, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, మాజీ ఎంపీపీ పెంటి శ్రీనివాసరావు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, ప్రచార విభాగం గోగుల వెంకయ్య, పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, వాలంటీర్ విభాగ అధ్యక్షులు ఎం.డి ఇమ్రాన్ పాషా, బీసీ సెల్ అధ్యక్షులు గుంజ ఆశీర్వాదం, మారిశెట్టి అనీల్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్నెప్పారావు, నరసింహారెడ్డి, బాణావతి రాజు, షేక్ ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా పొట్టి శ్రీరాములు 124వ జయంతి

### ముఖ్యమంత్రి చంద్రబాబు విగ్రహ స్మృతి వనం ప్రకటనతో సంబరాలు

### గాంధీ సెంటర్‌లో అన్న వితరణ

**నందిగామ, మార్చి 16, మేజర్ న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు 124 వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర రాజధాని అమరావతిలో ఆ మహనీయుని 58 అడుగుల ఎత్తులో విగ్రహం ఏర్పాటు చేస్తామని,స్మృతివనం ఏర్పాటు చేస్తామని,12 నెలలు 12 కార్యక్రమాలతో 125 వ జయంతి ఉత్సవం రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుందామని, పొట్టి శ్రీరాములు స్వగ్రామమైన పడమటి పల్లెలోని ఆయన నివాసాన్ని మ్యూజియం గా రూపుదిద్దుతామని, ఆ గ్రామంలో ఆధునిక వసతులతో ఆరోగ్య కేంద్రం హైస్కూల్ భవనాన్ని నిర్మిస్తామని, 2047 కల్లా మన రాష్ట్రాన్ని నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుదామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో ఆదివారం నాడు ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ నందిగామ గాంధీ సెంటర్ లో ఆర్యవైశ్య సంఘం నాయకుడు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో... ముఖ్యమంత్రి చిత్ర పటానికి, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నేత సాయిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్ర ఆర్యవైశ్యులకు ఎన్నో పథకాలు అమలు చేయడానికి కొట్లాది రూపాయలు వెచ్చించారని వారి అభ్యున్నతికి నిరంతరం కృషి గావిస్తున్నారని కొనియాడారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డిప్యూటీ ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, మున్సిపల్ శాఖ మాత్యులు పి.నారాయణ, విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కు, కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ కేరింతలతో, ఆనందోత్సవాలతో,బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ముందుగా నందిగామ గాంధీ సెంటర్లో పొట్టి శ్రీరాములు




చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గాంధీ సెంటర్ లో 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొండూరు వెంకట్రావు, ఏపూరి నాగేశ్వరరావు,మారం అమరయ్య, గోపు పూర్ణ, మహంకాళి కోటి,మనబోతు శ్రీరామ,గోనెల నాగ శ్రీను, వీసం జగదీష్, ఇంటిమాల ప్రవీణా ఆనంద్,బిజేపి నాయకులు బుర్రా వెంకట్రావు ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు పబ్బతి జనార్ధనరావు,చల్లా గాంధీ, అడ్డగిరి కృష్ణమూర్తి, కందుకూరు భరణి కుమార్, పులిపాటి కోటి,సముద్రాల రమేష్, పులిపాటి సత్యం, మారం సత్యనారాయణ, పబ్బతి కిషోర్,కందుకూరి చంద్రం, పమిడిమర్రి ఆంజనేయులు,దుడ్డు నాగేశ్వరావు, చింతలపూడి రమణ, కొప్పు మురళి, సముద్రాల సిండికేట్ సత్యం, జల్లా రవి,కేతేపల్లి ఆంజనేయులు, సముద్రాల సాయి,కేతేపల్లి పవన్, వుడతా హను మంతరావు, అనుమోలు బాల, మహంకాళి అయ్యప్ప, టైపిస్ట్ వెంకటేశ్వర రావు, మహంకాళి భాస్కరరావు, దూపగుంట్ల గుప్త, గోనుగుంట్ల హరి, మహంకాళి నాగేశ్వరరావు, సిద్ధంశెట్టి ఆంజనేయులు, కందుకూరి శ్రీను, సముద్రాల శ్రీను, పబ్బతి నరేంద్ర, గోనెల నాగరాజు, బలుసుపాటి నాగరాజు, యాటగిరి ఏడుకొండలు, తుపాకుల శివాజీ,సాయి, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి జరిగే టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి




**పామర్రు మార్చి 16 మేజర్ న్యూస్:** పామర్రు నియోజకవర్గ పరిధిలో పదవ తరగతి పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఉయ్యూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారిణి పద్మ రాణి తెలిపారు. పామర్రు నియోజవర్గం పరిధిలో 1476 మంది పరీక్షలకు హాజరుకానుండగా 18 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె చెప్పారు. పామర్రు మండలంలో 426 మంది విద్యార్థులకు గాను పామర్రు లోని శ్రీ కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏఎన్ఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్, అసిస్సి ఇంగ్లీష్ మీడియం స్కూల్, అడ్డాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నిమ్మకూరులోని ఏపీఆర్జేసీ పాఠశాలలు కేంద్రాలుగా ఉన్నాయన్నారు. అలాగే పెదపారుపూడి మండలంలో 183 మంది విద్యార్థులకు గాను వెంట్రప్రగడ, యవమర్రు లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పమిడిముక్కల మండలంలో 328 మంది విద్యార్థులకు పమిడిముక్కల, తాడంకి, మేడూరు, కపిలేశ్వరపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొవ్వ మండలంలో 359 మంది విద్యార్థులకు గాను మొవ్వ, కోసూరు, కాజ, కూచిపూడి, నిడుమోలు లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తోట్లవల్లూరు మండలంలో 180 మంది విద్యార్థులకు గాను తోట్లవల్లూరు, పెనమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ పరీక్షలకు అరగంట ముందు విద్యార్థులను పరిక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని, సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచీలు వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబడవని పద్మ రాణి తెలిపారు.



## సిజ్జికి అభినందనల వెల్లువ

**తిరువూరు మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేర కు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా యాక్టివిటీ సెక్రటరీగా తిరువూరు ముస్లిం మైనార్టీ నాయకులు మహ్మద్ ఖిజర్ అలీ (సిజ్జి)ని జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, నియోజకవర్గ ఇంచార్జ్ స్వామి దాస్ నియమించారు. ఈ సందర్భంగా శనివారం తిరువూరు పట్టణంలోని సూర్య రెస్టారెంట్ (ఫంక్షన్ హాల్)లో ఖిజర్ అలీ (సిజ్జి) కు వైసీపీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాస్ ఆధ్వర్యంలో వైసీపీ ముఖ్య నాయకులు శాలువా తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వామిదాస్ మాట్లాడుతూ ఖిజర్ అలీ ( సిజ్జి) ఎన్టీఆర్ జిల్లా వైసీపీ పార్టీ యాక్టివిటీ సెక్రటరీ గా ఎన్నికైనందుకు ఆయన అభినందనలు తెలిపారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సిజ్జి కృషి చేయాలని. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని రానున్న రోజుల్లో ముఖ్య మంత్రి ని చేయటమే సిజ్జి లక్ష్యం గా పని చేయాలని స్వామి దాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నియోజకవర్గ స్థాయి వైసీపీ ముఖ్య నాయకులు ముస్లిం మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు వితరణ



**కంచికచర్ల మార్చి 16 మేజర్ న్యూస్ :** స్థానిక అంబేద్కర్ కమ్యూనిటీ హాలు లో తెలుగుదేశం పార్టీ నాయకులు బర్రె శంకరరావు ఆర్థిక సహాయంతో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు అందజేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమం లో కోగంటి మాట్లాడుతూ సోమవారం నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలు విద్యార్థులందరూ బాగా రాయాలని ఆకాంక్షించారు.మంచి మార్కులతో ఉత్తీర్ణులై ఉన్నత చదువులు చదివి గొప్ప ఉద్యోగాలలో స్థిరపడాలని అభిలాషించారు. మిమ్మల్ని చదివించేందుకు మీ తల్లిదండ్రుల పడ్డ శ్రమకు తగ్గ ఫలితం అందించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దేవి రెడ్డి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు రొంపిచర్ల శ్యామ్, బర్రె వాసు,బర్రె గగన్ మాధవ్, యాదల జాన్ వెంకటేశ్వరరావు,యాదాల యేసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు




**గన్నవరం, మార్చి 16, మేజర్ న్యూస్:** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని గన్నవరంలో ఉన్నటువంటి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు, అలాగే శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రార్థన మందిరంలో పొట్టి శ్రీరాములు వారి చిత్రపటానికి పూల మాలలు సమర్పించి నివాళులు అర్పించినారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ గన్నవరం మిత్ర అధ్యక్షు లు కందగడ్డల నాగ రాము మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు. ఆయన కృషితోనే తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని, పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణకు జీవితాంతం కృషిచేశారని, అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం అందరం పునరంకిత మవుదామని నాగ రాము అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రార్థన మందిరం అధ్యక్షులు కందగడ్డల కృష్ణారావు, వాసవి క్లబ్ గన్నవరం మిత్ర అధ్యక్షులు కందగడ్డల నాగ రాము, సెక్రటరీ మదుపల్లి విద్యాసాగర్, ట్రెజరర్ తిరువీధుల పృథ్వీరాజ్, వాసవి క్లబ్ జోన్ చైర్ పర్సన్ అనిల్ మణికుమార్ పాల్గొన్నారు.

## పజ్జూరు వారి పంచల వేడుకలలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పజ్జూరు వారి పంచల వేడుకల్లో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. మండల కేంద్రమైన జి కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పజ్జూరు శ్రీనివాసరావు మనుమళ్ల పంచెల వేడుకలను ఆదివారం జి.కొండూరులో ఘనంగా జరుపుకున్నారు. పజ్జూరు వెంకట శివప్రసాద్ యామిని దంపతుల కుమారులు చి.భాను వెంకట మణి సాయి అఫీష్, చి.ఎ షణ్ముఖ అభినవ్ ల నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు కృష్ణప్రసాదు చిన్నారులను ఆశీర్వదించారు. వారికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయ గణపతి స్వామి 5వ వార్షికోత్సవం



**కంచికచర్ల మార్చి 16 మేజర్ న్యూస్ :** ఇందిరా కాలనీ లో వేంచేసియున్న శ్రీ విజయ గణపతి స్వామి వారి దేవాలయ 5వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు కాకాని పవన్ విశేష పూజలు జరిపారు.ఉదయం స్వామి వారికి వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, విఘ్నేశ్వరుడు పూజ, నవగ్రహారాధన గణపతి హోమం చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## అనారోగ్యంతో ఉన్న కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే



**పామర్రు మార్చి 16 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్త పావులూరి రంగారావు ఇటీవల అస్వస్థతకు గురికాగా పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. గత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా ఎన్నికల క్యాంపైనర్ గా అందించిన సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. అతనికి పక్షవాతం రావడంతో ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటుండగా ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి వెళ్లి ఆయనను పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని ఆయనకు ఎటువంటి అవసరం వచ్చిన తనను సంప్రదించాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయ్యేలా చూస్తానని పేర్కొంటూ ఆయనకు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే స్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు వల్లూరు పల్లి గణేష్, పార్టీ నాయకులు చాట్ల రమేష్, దాలిపర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి గుండెలలో చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు



**పెడన, మేజర్ న్యూస్ :** తెలుగు వారి గుండెలలో చిరస్మరణీయుడుగా నిలిచిపోయిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు అని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొల్లూరి సత్యనారాయణ (చిన్న) అన్నారు. ఈ మేరకు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్) పట్టణ ఆర్యవైశ్య సంఘం, మండల ఆర్యవైశ్య సంఘం, శ్రీ వాసవి మహిళా మండలి, వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు తదితర స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వాసవి ప్రార్థన మందిరంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి, పాత కూరగాయల మార్కెట్ దగ్గర ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి, పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొల్లూరి మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసిన పొట్టి శ్రీరాములు ఆత్మ ఆత్మబలిదానంతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం తో పాటు భారతదేశంలో భాషా ప్రయత్నం ఏర్పడ్డాయని ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని, పొట్టి శ్రీరాములు ఉద్యమం తోటే గిరిజనులకు దేవాలయ ప్రవేశం జరిగిందని తెలిపారు. అనంతరం స్థానికులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా, సభ్యులు కొల్లూరి భాస్కర్, భవిరిశెట్టి రాఘవరావు, సబ్బిశెట్టి ఓంకార్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాస్, శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొల్లూరి మంజులత, ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి, కార్యవర్గ సభ్యురాలు తమ్మన సుశీల, వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కొల్లూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**పామర్రు మార్చి 16 మేజర్ న్యూస్ :** పామర్రు టౌన్ లో తాడిశెట్టి జయమ్మ నూతన గృహప్రవేశ వేడుక లలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఇంటి వద్ద ఆయనకు చేదోడువాదోడుగా ఉంటూ వంట వార్పు చేసిపెడుతున్న జయమ్మ నూతన గృహప్రవేశం ఎంతో సంతోషకరంగా ఉందని ఈ సందర్భంగా కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు జయమ్మ కుటుంబ సభ్యులు ఎంతో సంతోషంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మా జయమ్మను చక్కగా చూసుకోండంటూ కుమారుడు కుటుంబరావు దంపతులతో మాట్లాడి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పార్టీ నాయకులు చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాంబశివరావు కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**పమిడిముక్కల మార్చి 16 మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పమిడిముక్కల గ్రామంలో గుమ్మడి సాంబశివరావు కుమారుడు ఇటీవల మరణించగా ఆ కుటుంబ సభ్యులను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పరామర్శించారు. చిన్న వయసులో సాంబశివ కుమారుడు అకాల మరణం చెందడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కృష్ణాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నాదెళ్ల సుబ్రమణ్యం, పార్టీ నాయకులు కొల్లిపర బాబి తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని కుల క్షత్రియుల సంక్షేమమే టీడీపీ ధ్యేయం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అగ్నికుల క్షత్రియుల సంక్షేమానికి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలుగుదేశం రాష్ట్ర పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి, అవనిగడ్డ నియోజ క వర్గం పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం అవనిగడ్డ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అగ్ని కుల క్షత్రియ ప్రతినిధులు అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బడుగు, బలహీన వర్గాల వారి కోసం అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థా పించారని కొద్ది మందికే పరిమితమైన రాజకీయాలను బడగు బలహీన వర్గా లకు చేరువ చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు..తీర ప్రాంత గ్రామా లలోని సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామాలలో అగ్ని కుల క్షత్రియులు ఎదుర్కొం టున్న పలు సమస్యలను అగ్ని కుల క్షత్రియులు ఆయన దృష్టికి తీసుకురాగా మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరి, శాసన సభ్యులు మండలి బుద్ధప్రసా ద్ తదితర సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామనీ భరోసా ఇచ్చారు. కూటమి లో ఉన్నామని , పొత్తు ధర్మాన్ని పాటిస్తూ ముందుకు వెళ్ల దామన్నారు. అగ్ని కుల క్షత్రియులు ఐక్యంగా ఉండాలనీ , పార్టీకి అన్నివేళలా అండగా ఉండాలని కోరారు.. దివి ప్రాంతానికి చెందిన అగ్నికులా క్షత్రియులు తన దృష్టికి తీసుకువచ్చి సమస్యలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకు వెళతానని కనపర్తి హామీ ఇచ్చారు.. టీడీపీ బీసీ ఫెడరేషన్ అగ్ని కుల క్షత్రియుల విభాగం కృష్ణాజిల్లా కన్వీనర్ లకనం నాగాంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితునిగా పాల్గొన్న నియోజ కవర్గ తెలుగుదేశం నాయకులు, ఎన్నారై పారిశ్రామికవేత్త బొబ్బా గోవర్ధన్ మాట్లాడుతూ అగ్నికుల క్షత్రియ సామాజికవర్గం ఆది నుంచి తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తూ వస్తోందని, వారి సమస్యల పరిష్కారానికి తెలుగు దేశం పార్టీ కట్టుబడి ఉందని అన్నారు.. ఇప్పటికీ చాలా తీర గ్రామాల్లో తాగు నీటి సమస్య సాగునీటి సమస్య కొనసాగుతున్నాయని వాటి శాశ్వత పరిష్కా రానికి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కట్టుబడిఉందన్నారు.. అవనిగడ్డ నియోజకవర్గంలో మత్యకార గ్రామాల్లో అభివృద్ధి విషయంలో అటవీ శాఖ తీరుపై గోవర్ధన్ అసహనం వ్యక్తం చేశారు. ఇంకా సాంప్రదాయ పడవల్లోనే ఈ ప్రాంత మత్స్యకారులు వేట సాగి స్తున్నారని, మారుతున్న ప్రపంచంతో పాటు అధునాతన సాంకేతిక పరిజ్ఞా నాన్ని అగ్నికులు క్షత్రియులు అందిపుచ్చుకోవాలి పిలుపునిచ్చారు. తొలుత కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాగాయలంక మాజీ జడ్పీటీసీ కన్నా నాగరాజు, మోపిదేవి మండల పార్టీ అధ్యక్షుడు నడకుదిటి జనార్ధనరావు, నాయకులు కర్రి కృష్ణమూర్తి, విశ్వనాథ పల్లి భిక్షం, సైకం దీనేష్, కొక్కిలిగడ్డ నాగరాజు, కోపనాతీ సత్యనారాయణ, నాగిడీ శివనాగేశ్వరావు, విశ్వనాథపల్లి సోమేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి తీర ప్రాంత గ్రామాల అగ్ని కుల క్షత్రియుల ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ సమీపంలో..



రాష్ట్ర అవతరణకు పోరాడి ఆత్మార్పణ చేసుకున్న అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని ఆర్యవైశ్య నేతలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో గల అమరజీవి పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ, దివంగత సీఎం కొనిజేటి రోశయ్య విగ్రహాలకు ఆర్యవైశ్య నేతలు కో డూరు పవన్,. నంబూరి వెంకటేశ్వరరావు, వేముల భాను లు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు దీక్ష అజరామరం అని ఒకటా రెండా యాభై ఆరు రోజుల దీక్ష ఉదయం మొదలుకొని రాత్రి వరకు ఉండి పొద్దు పోయాక తినేసి ఉపవాసం కాదు ఇది పుణ్యం కోసము లక్ష్మీ కటాక్షం కోసము చేసిన వ్రతం అసలే కాదు ఒక గొప్ప లక్ష్యం కోసం ఒక మహా సంగ్రామం సిద్ధాంతం కోసం అలుపెరగక చేసిన రాద్ధాంతం అదే ఆయన ప్రాణ త్యాగం పొట్టి వాడివైనా గట్టివాడివయ్యా పంతం నీ సొంతం దీక్ష నీ రక్ష నిజాయితీని ఆనవాయితీ ఉపవాసం నీ సహవాసం నిరాహార. నిరావధికం కాదు ఇది ఆ మరణం అలా అయ్యింది. నీ వీరమరణం ఆంధ్ర రాష్ట్రం నీ ఆవరణం. నీ కల తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఒకటి రెండు అయినా వీడిన వీడలేదు తెలుగువాడు వెలుగు వాడై మా తెలుగు భాషలందు లెస్స అమరజీవికి ప్రణామములు అటువంటి అమరజీవి పొట్టి శ్రీరాములను ప్రతి ఒక్కరూ స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## వేములకొండ వారి వివాహ మహోత్సవ వేడుకలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పినపాక గ్రామానికి చెందిన వేములకొండ వేణుగోపాలరావు పద్మల కుమారుడు లక్ష్మీప్రసాద్ వివాహం సాయినిఖిత తో నేటి రాత్రి జరగనుంది. ఈ వివాహ మహోత్సవ వేడుకలను పురస్క రించుకొని స్థానిక శాసనస భ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వరుడు లక్ష్మీప్రసాద్ ని, వధువు సాయిని ఖితని ఆశీర్వదించి వారికి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపా రు. అనంతరం జి కొండూరు మండలం పినపాక గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు అందజేశారు. ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి



**గుడివాడ, మేజర్ న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలను గుడివాడ మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షచేసి ఆత్మ బలిదానం చేసారని గుర్తుచసుకున్నారు. ఆయన ఆత్మ బలిదానంతోనే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటమే కాకుండా దేశంలో భాషా ప్రయత్నం కూడా జరిగిందన్న విషయాన్ని నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బందితోపాటు రెవెన్యూ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## స్రవంతి హాస్పిటల్స్ మెగా మెడికల్ క్యాంపును సందర్శించిన ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనల మేరకు బొందలపాటి సుధాకర్ ఆధ్వర్యంలో పొందుగల గ్రామం లో స్రవంతి హాస్పిటల్స్ వారిచే ఏర్పాటు చేయబడిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సందర్శించినారు. ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం డాక్టర్స్‌తో మాట్లాడినారు ప్రజల యొక్క ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలతో ప్రభుత్వం మీకు ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చినారు. అంతకుముందు ఆరోగ్యశ్రీ పథకం కింద ఐదు లక్షలు మాత్రమే ఉండేది అని గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఇప్పుడు 25 లక్షలు చేశారు అని ప్రజలకు తెలియజేసినారుఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన బొందలపాటి సుధాకర్ ని అభినందించారు.

## విచారణ గురువులు ఆధ్వర్యంలో 14 స్థలముల పాట్ల స్మరణ



**గన్నవరం, మార్చి 16, మేజర్ న్యూస్ :** తపస్సు కాలంలో భాగంగా గన్నవరం విచారణ లోని వి యన్ పురం కాలనీలో బహిరంగ శిలువ మార్గము సాయంత్రం ఐదు గంటలకు వి యన్ పురం పురవీధులలో 14 స్థలముల పాట్ల స్మరణ విచారణ గురువులు వారి ఆధ్వర్యంలో జరిగింది. విచారణతో పాటు వి యన్ పురంలోని కథోలిక క్రైస్తవులు శిలువ మార్గంలో పాల్గొని క్రీస్తు పాటుల స్మరణను 14 స్థలములుగా పురవీధులలో లోక రక్షకుడిని స్తుతిస్తూ, స్తుతిగీతాలు ఆలపిస్తూ కొనియాడారు. అనంతరం థామస్ ప్రార్థించారు. భక్తి గీతాలు ఆలపించిన గాయక బృందం ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు యువతి యువకులు పాల్గొన్నారు.







## ఆగడు, అతిథి లకు అండగా మహేష్ బాబు ఫౌండేషన్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలైన ఆగడు అతిథి పేర్లను తన పిల్లలకు పెట్టుకున్న వీరాభిమాని ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు అన్న కథనాలకు స్పందించి ఆ కుటుంబానికి అండగా ఉంటామని మహేష్ బాబు ఫౌండేషన్ ఇచ్చిన హామీ మేరకు ఆదివారం వారికి స్కాలర్షిప్ లను అందజేశారు. విజయవాడ నోవా టెల్ హెూటల్ లో మహేష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ స్టార్ కృష్ణ స్కాలర్ షిప్ ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేష్ బాబు భార్య నమ్రత శిరో ద్కర్ పాల్గొన్నారు. ఇటీవల మోపిదేవి మండలం ప్రశాంత్ నగర్ లో మహేష్ బాబు అభిమాని ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు అని వచ్చిన కథనికి స్పం దించి అతని పిల్లలైనా ఆగడు, అతిది ల పూర్తి చదువులకు అయ్యే ఖర్చు బాధ్యత తీసుకోవడం జరిగింది. రెండవ సంవత్సరం స్కాలర్షిప్ అందించేం దుకు విజయవాడ నోవాటెల్ హెూటల్ కు ఆహ్వానించి పిల్లలతో నమ్రత ముచ్చటించారు, పట్టుదలగా చదివి, చదువులతో పాటు క్రీడా రంగాల్లో రాణించాలని కోరుతూ, పిల్లలతో కొద్ది సేపు ముచ్చటించి వారితో గ్రూప్ ఫోటోలు దిగారు.

## విద్యుత్ సరఫరాకు తాత్కాలిక అంతరాయం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** ఏపీ ట్రాన్స్కో వారి 220 కెవి నున్న గుడివాడ ట్రాన్సిషన్ లైన్ లో ఆధునీకరణ లో భాగంగా15 రోజులు పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని దీనికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏపీ ట్రాన్స్కో విజయవాడ ఎస్ కోటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంకేతిక మరమ్మతులు చేయవలసి ఉన్నందున ఇందులో భాగంగా 16వ తేదీ ఆదివారం నుండి ఈనెల 31వ తేదీ వరకు ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు పనులు చేయు నిమిత్తం ఏపీ ట్రాన్స్కో ప్రణాళిక బద్ధంగా సమయత్వం అయింది అన్నారు 220 కెవి విద్యుత్ ఉపకేంద్రం గుడివాడలో ఒక సర్క్యూట్ విద్యుత్ సరఫరా అని తాత్కాలికంగా ఆపివేయడం జరుగుతుందన్నారు. దీనివలన సాధారణ ప్రజలకు విద్యుత్ సరఫరా ఎటువంటి అంతరాయము కలగకుం డా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయడం జరిగిందని కానీ అత్యవసరమైన పరిస్థితులు ఉత్పన్నం అయితే మాత్రమే ఈ క్రింది 220 కెవి మరియు 132 కెవి ఉప కేంద్రాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందన్నారు 132 కె.వి పామర్రు ఉపకేంద్రం 132 కెవి మచిలీపట్నం 132 కెవి అవనిగడ్డ 132 కెవి చిగురుకోట ఉప కేంద్రాలలో మరియు ఆ ప్రాంత ప్రజలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుందని ఈ విషయం గమనించి విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని కోరారు.

## నూతన వస్త్ర బహుకరణ వేడుకల్లో ఎమ్మెల్యే



**పెదపారుపూడి మార్చి 16 మేజర్ న్యూస్:** పెదపారుపూడి మండలం యలమర్రు గ్రామంలో జరిగిన తుమ్మపూడి సునీల్ కుమార్తె నూతన వస్త్ర బహుకరణ వేడుకలలో పామ ర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్తె మైథిలిని ఆశీర్వదించి ఆ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పార్టీ నాయకులు చాట్ల రమేష్, దాలిపర్తి ప్రసాద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల మార్చి 16 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం మంటా డ శివారు రెడ్డిపాలెంలో జరిగిన కాలపురెడ్డి సూరి అప్పన్న కుమారుని వివాహ వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా నూతన వధూవరులు ప్రసాద్ – కుమారి లను ఆయన ఆశీర్వదించారు. అలాగే అప్పన్న కుటుంబ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు అందించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మచిలీపట్నం మున్సిపల్ నూతన కార్యాలయ నిర్మాణ పనులు పూర్తి చేస్తాం





## మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** త్వరలో మచిలీపట్నం మున్సిపల్ నూతన కార్యాలయ భవన నిర్మాణ పనులను పునఃప్రారంభిస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం ఆయన నగర కార్పొరేషన్ పరిధిలోని 19వ డివి జన్లో పాత రైల్వే స్టేషన్ ఎదురుగా నిర్మాణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 1864లో మచిలీపట్నం మున్సిపాలిటీ ఏర్పాటయిందన్నారు. తర్వాత మచిలీపట్నం నగర కార్పొరేషన్‌గా మార్పు చెందిన తరుణంలో 2016లో ఈ ప్రాంతంలో నూతన కార్యాలయ భవన నిర్మాణానికి శంకు స్థాపన చేసి పునాదుల స్థాయి వరకు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అయితే, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పనులు ముందుకు సాగలేదన్నారు. ఆ పనులను తిరిగి పునః ప్రారంభించేందుకు అంచనాలు తయారు చేయాలని ఇప్పటికే మున్సిపల్ అధికారులకు సూచించడం జరిగిందన్నారు. అదే విధంగా మచిలీపట్నం నగర పరిధిలో ఉన్న మున్సిపాలిటీకి చెందిన భూములను ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామి పద్ధతిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించామన్నారు. దానిలో భాగంగా బేబీ సెంటర్, ము న్సిపల్ కార్యాలయం, పాత కూరగాయలు మార్కెట్, బళ్ళదొడ్డి వంటి వాటిని ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తామన్నారు. అదేవిధంగా చారిత్రాత్మక ప్రాంతమైన కోనేరు సెంటర్‌ను వ్యాపారస్తుల భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు డి పి ఆర్‌ను రూపొందిస్తున్నామని, త్వరితగతిన ఈ ప్రణాళికను ముందుకు తీసుకువెళ్ళేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్ సహకారంతో ఒక ప్రత్యేకమైన టీమును ఏర్పాటు చేస్తున్నామన్నారు. మచిలీపట్నం నగరాన్ని సుందరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంత్రి వెంట కూటమి నాయకులు బండి రామకృష్ణ, కొనకళ్ళ జగన్నాధరావు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి





## శ్రీ వీరమ్మ తల్లి అమ్మవారి ప్రతిష్ట వేడుకల్లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## విగ్రహమూర్తులకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే రాము

**గుడ్లవల్లేరు మార్చి 16 మేజర్ న్యూస్:** శ్రీ వీరమ్మ తల్లి అమ్మవారి చల్లని ఆశీస్సులు, దీవెనలతో ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. గుడ్లవల్లేరు మండలం మామిడికోళ్ల గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీ వీరమ్మ తల్లి అమ్మవారి ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో ఆదివారం ఉదయం ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాము ప్రతిష్టించనున్న విగ్రహమూర్తులకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే రాముకు వేద ఆశీర్వచనాలు అందజేసి సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఎంతో వైభవంగా జరుగుతున్న శ్రీ వీరమ్మ తల్లి అమ్మవారి ప్రతిష్ట వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడుసుమిల్లి రామ్మోహనరావు(చంద్రాల చిట్టిబాబు), చాపరాల బాలాజీ, మల్లిపెద్ది సుబ్రమణ్యం, కొడాలి రామరాజు, చేకూరు జగన్మోహన్రావు, అడుసుమిల్లి శివ రాజేష్, మామిడికోళ్ల గ్రామ నాయకులు తోట మల్లికార్జున, కె.అనుప్రసాద్, తోట ప్రసాద్, జె.శ్రీరామ్, తోట రాధిక, తోట తేజ, నరేంద్ర, మండా రాంబాబు, మండ లక్ష్మణరావు, తోట వెంకటేశ్వరరావు, శివన్నారాయణ, పెద్ద సంఖ్యలో భక్తులు, ఉత్సవ కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసత్యనారాయణస్వామి, శ్రీగంగానమ్మ తల్లి దేవస్థానాల జీర్ణోద్ధరణలకు భక్తుల భూరివిరాళాలు



## చిన్నారి చాపరాల దృతి 50 వేల విరాళం, పెద్దల ఆశీస్సులు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు గ్రామంలోని రెండో అన్నవరంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానం, శ్రీ గంగానమ్మ అమ్మవారి దేవస్థానముల జీర్ణోద్ధరణలకు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ పెద్దలు సంకల్పించడంతో భక్తులు భూరి విరాళాలతో తమ దాతృత్వం చాటుతున్నారు. ఈ క్రమంలో మాజీ సర్పంచ్ చాపరాల బాలాజీ, పోలవరపు వెంకట్రావుల మనుమరాలు, చాపరాల రాకేష్ మౌనిక దంపతుల కుమార్తె చిన్నారి చాపరాల దృతి 50 వేల రూపాయల విరాళంను దేవస్థానాల జీర్ణోద్ధరణలకు గ్రామ పెద్దలు వల్లభనేని వెంకట్రావు, ఈడ్పుగంటి ఉమా, వల్లభనేని సుబ్బారావు లకు ఆదివారం అందచేసారు. అలాగే ప్రవాస భారతీయులు వైద్య దంపతులు డాక్టర్ సూరపనేని యదుపూర్ణచంద్రప్రసాద్ డాక్టర్ జన్మోహిని దంపతులు, కుమారులు సుచేల్, సందీప్‌ల 10 లక్షల విరాళ హామీలో తొలివిడతగా 5 లక్షలు, ప్రవాస భారతీయులు పోలవరపు జగదీశ్వరరావు(అమెరికా) లక్ష రూపాయలు, వల్లభనేని పాండురంగారావు, కస్తూరి, వెంకట రామయ్యలు లక్ష రూపాయలు, డాక్టర్ పి.రాజశ్రీ 10 వేలు, దాసరి రాజా కుమార్తె సుంకర నీలిమ కిరణ్ 10 వేలు విరాళాలను అందచేసి దేవస్థానముల జీర్ణోద్ధరణలకు తమ దాతృత్వం చాటడం విశేషం.

దేవస్థానాల జీర్ణోద్ధరణలకు 30 లక్షల అంచనాలతో మార్చి 10న శ్రీ గంగానమ్మ అమ్మవారి దేవస్థానంకు, 30 లక్షల అంచనాలతో మార్చి 15న శ్రీరమాసహిత సత్యనారాయణ స్వామి దేవస్థానంలలో గ్రామ పెద్దలు కొసరాజు బాపయ్య చౌదరి, వల్లభనేని వెంకట్రావు, వల్లభనేని వెంకట సుబ్బారావు, ఈడ్పుగంటి ఉమామహేశ్వరరావు, పోలవరపు వెంకట్రావు, పొట్లూరి రవి, చాపరాల బాలాజీ, పొట్లూరి సత్యనారాయణ చాపరాల రాజా, యలమంచిలి రామకోటేశ్వరరావు, యెనిగళ్ళ నాగేశ్వరరావు, వైపిసి ప్రసాద్ ఆలయ కమిటీ కొప్పురావూరి రవీంద్ర, మురాల నరేష్ తదితరులు వేద పండితుల మంత్రోఛ్ఛారణలమధ్య భూమి పూజలు, ప్రత్యేక పూజలు జరిపిన సంగతి విదితమే.

# శ్రీకొండలమ్మ తల్లికి భక్తుల మొక్కుబడులు, పాలపొంగళ్ళు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో మార్చి 16 ఆదివారం సంధర్భంగా శ్రీ అమ్మవారిని సుమారు 10,000 పైగా భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకున్నారు. శ్రీ అమ్మవారి దేవస్థానంనకు విచ్చేసిన భక్తులకు తాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు, ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనంనకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు జరుగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ ఎన్ వి వి సత్యనారాయణ, పోలీసు సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేశారు.



# కలెక్టర్‌కి అభినందన సర్టిఫికెట్‌ను అందజేసిన గురువు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** డీకే బాలాజీ 108 రౌండ్ల సూర్య నమస్కారాలు చేయడం గొప్ప విషయమని ఆంధ్ర ప్రదేశ్ యోగాసభ మచిలీపట్నం విభాగం యోగా గురువులు గురునాథ బాబు పేర్కొన్నారు. కృష్ణాజిల్లా కలెక్టర్, డికె బాలాజీ,రధసప్తమి సందర్భంగా గత ఫిబ్రవరి నెల 2 వ తేదీన కృష్ణాజిల్లా పరిషత్ ఫంక్షన్ హాల్ లో 150 మంది యోగా సభ్యులతో కలిసి 108 రౌండ్ల సూర్య నమస్కారాలు చేసారు. 108 రౌండ్ల సూర్య నమస్కారాలు చేసినందుకు జిల్లా కలెక్టర్ బాలాజీని ఆల్ ఇండియా యోగా ప్రిన్సిపల్ యోగాచార్య డా.దమయంతి శర్మ అభినందించారు. డా. దమయంతి శర్మ ఇచ్చిన అభినందన సర్టిఫికెట్ ను ఆదివారం ఉదయం నగరంలోని ఉదయపు నడక మిత్రమండలి భవనంలో యోగా సభ్యుల హర్షధ్వానాల మధ్య యోగా గురువులు గురునాధబాబు, మహాలక్ష్మి చింతయ్య, రమేష్ కలెక్టర్ డికె బాలాజీకి అందించారు.

# కోడి పందాల శిబిరంపై దాడి

## 16 మంది అరెస్ట్

**తోట్లవల్లూరు మార్చి 16 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండల పరిధిలో కోడిపందాలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు దాడి చేసి 16 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై సిహెచ్. అవినాష్ తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని దేవరపల్లి గ్రామ శివారు రాజీ గడ్డ ప్రాంతంలో కోడిపందాలు నిర్వహిస్తుండగా ఆదివారం దాడి చేశామన్నారు. ఈ దాడిలో 16 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకోవడంతో పాటు 8,900 రూపాయల నగదు, మూడు కోళ్లు, ఐదు మోటర్ సైకిళ్ళు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999